# Energy Conservation Day

Usharama College of Engineering and Technology NSS Unit organized **Energy Conservation Day** on **December 12** in the college campus. On this occasion, a **poster presentation programme** was conducted to create awareness among students about the importance of energy conservation and the effective use of renewable energy resources.

NSS volunteers actively participated by preparing and displaying informative posters highlighting energy-saving methods, the importance of renewable energy, and ways to reduce energy wastage. The programme encouraged students to adopt responsible energy consumption habits in their daily lives.









S



ABN
ఆంధ్రజ్యోతి

# ఇంధన పరిరక్షణపై అవగాహన

**ఉంగుటూరు, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి) :** ఇంధన శక్తి పరిరక్షణ, ప్రాముఖ్యతపై అవగాహన కలిగివుండటం అవసరమని, ఇంధన వృథాను అరికట్టి, శక్తి వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై వుందని తేలప్రోలు ఉషారామా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జీవీకేఎస్వీ ప్రసాద్ అన్నారు. ఈఈఈ విభాగం ఆధ్వర్యంలో జాతీయ ఇంధన సంరక్షణ దినోత్సవం శనివారం స్థానిక కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంధన పొదుపు, ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకు ఇన్స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ పోస్టర్ ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఇంధన వినియోగాన్ని తగ్గించడం, విద్యుత్శక్తిని ఆదాచేయడం, పునరుత్పాదక శక్తి వనరుల వినియోగం, తదితర అంశాలపై ఆకట్టుకునే పోస్టర్లను విద్యార్థులు ప్రదర్శించారు. ఉత్తమ పోస్టర్లకు ప్రిన్సిపాల్ బహుమతులు అందజేశారు. వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు పోస్టర్ ప్రదర్శనను సందర్శించి ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. ఈఈఈ విభాగాధిపతి కే.నరేష్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.



పోస్టర్ల ప్రదర్శనను ఆసక్తిగా తిలకిస్తున్న ప్రిన్సిపాల్ జీవీకేఎస్వీ ప్రసాద్

## తేలప్రోలు ఉషా రామ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా జాతీయఇంధన సంరక్షణ దినోత్సవం



**గన్నవరం (తెలుగు తేజం ప్రతినిధి)**తేలప్రోలు ఉషారామా ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ ఇంధనసంరక్షణ దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు.కళాశాల ఇంజనీరింగ్ టెక్నాలజీ, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (ఈఈఈ) విభాగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఇంధనపొదుపుప్రాముఖ్యత పై అవగాహన కల్పించేందుకు పోస్టర్ ప్రదర్శన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈపోస్టర్ ప్రదర్శనలో విభాగానికి చెందినఅనేకమందివిద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, ఇంధన వినియోగాన్ని తగ్గించడం,విద్యుత్ శక్తిపొదుపుకుస ంబంధించిన పలు మార్గాలను వివరించారు,పునరుత్పాదకశక్తివనరులవినియోగం, విష్యత్ తరాలకు ఇంధనాన్నిఎలాసంరక్షించాలి అనే అంశాలపై ఆకట్టుకునే పోస్టర్లను దర్శించారు. ఈసందర్భంగా హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డా. కె. నరేష్ ట్లాడుతూ,విద్యార్థుల్లో ఇంధన సంరక్షణపై అవగాహనపెంపొందించడం ఎంతో వసరమని, ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి సానుకూల సందేశాన్ని అందిస్తాయని లిపారు. కార్యక్రమం చివర్లో ఉత్తమ పోస్టర్లకు ప్రిన్సిపాల్ బహుమతులు ందజేశారు.ఇన్స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ పోస్టర్ ప్రదర్శనలో ప్రతిభ చూపిన ద్యార్థులను కూడా అభినందించారు.

## ఉషారామ లో ఘనంగా జాతీయ ఇంధన సంరక్షణ దినోత్సవం



**ఉంగుటూరు, ఉదయతార :** తేలప్రోలు ఉషారామా ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ (ఈఈఈ) విభాగం ఆధ్వర్యంలో డిసెంబర్ 13న జాతీయ ఇంధన సంరక్షణ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంధన పొదుపు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకు పోస్టర్ ప్రదర్శన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ పోస్టర్ ప్రదర్శన ఈ విభాగానికి చెందిన అనేక మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, ఇంధన వినియోగాన్ని తగ్గించడం, విద్యుత్ శక్తి పొదుపుకు సంబంధించిన పలు మార్గాలను వివరించారు, పునరుత్పాదక శక్తి వనరుల వినియోగం, భవిష్యత్ తరాలకు ఇంధనాన్ని ఎలా సంరక్షించాలి అనే అంశాలపై ఆకట్టుకునే పోస్టర్లను ప్రదర్శించారు. ఈ సందరరేగా హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డా. కె. నరేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఇంధన సంరక్షణపై అవగాహన పెంపొందించడం ఎంతో అవసరమని, ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి సానుకూల సందేశాన్ని అందిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉత్తమ పోస్టర్లకు ప్రిన్సిపాల్ డా జి వి కె ఎస్ వి ప్రసాద్ బహుమతులను అందజేశారు. ఇన్నిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ పోస్టర్ ప్రదర్శనలో ప్రతిభ చూపిన విద్యార్థులను కూడా అభినందించారు.